TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆక్షింతలు

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 144 | శనివారం 03 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



నీ ధైర్యసాహసాలకు దేశం

గర్విస్తోంది..

పైలట్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్ష

ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో తీవ్రంగా గాయపడినా.. ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. శుక్రవారం వీడియో కాల్ ద్వారా మచ్చార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఘటన సమయంలో కాక్‌పిట్‌లో ఎదురైన పరిస్థితులను కెప్టెన్ ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన చూపించిన ధైర్యసాహసాలను మోదీ మరోసారి ప్రశంసించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

2 లో..

ప్రజా రవాణాను ఏకీకృతం


చేసే దిశగా కీలక అడుగు వేశాం

- అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ
- ఈ పాసుతో సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చు
- బస్సు - మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదు
- 25 లక్షలకు పైగా ప్రయాణికులకు పాసుతో ప్రయోజనం
- 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం
- మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2 లో..



హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి కామన్ ట్రావెల్ పాస్ ఈరోజు (శుక్రవారం) నుంచి అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ చేస్తారని వెల్లడించారు. ఈ పాసుతో ా== పరిధిలోని సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చని చెప్పుకొచ్చారు. ఈ కామన్ పాసుపై సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. పరిధిలోని సిటీ బస్సుల్లో ఈ పాస్ చెల్లుబాటవుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బస్సు - మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదని తెలిపారు. 25 లక్షలకు పైగా బస్సు ప్రయాణికులకు ఈ కామన్ పాసుతో ప్రయోజనం ఉంటుందని చెప్పుకొచ్చారు. 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు.



ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్..

ఈసీ కీలక ఆదేశాలు

ఓటర్ల జాబితాలో పేరు లేకపోతే.. ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా భారత ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ా×= ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు.. కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపిక చేసిన వర్గాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించింది.

2



2 మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి కామన్ పాస్..

భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరణ

భాగ్యనగరంలో మెట్రో, ఆర్టీసీ సేవలకు కామన్ పాస్ అందుబాటులోకి వచ్చింది. ఈరోజు(శుక్రవారం) ప్రజాభవన్‌లో మెట్రో - ఆర్టీసీ కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, వివేక్, అజారుద్దీన్ పాల్గొన్నారు. సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు డబ్బులు ఇచ్చి మరీ వన్ డే ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం కొనుగోలు చేశారు. రేపు(శనివారం) ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ద్వారా మెట్రోలో భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భాగ్యనగరం దేశానికి దశదిశలా మారేలా చేస్తున్నామని చెప్పారు.



2

బీజేపీలో గూటికి సీరియల్

ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్

నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



2

మహారాష్ట్రలో విషాదం.. ఈతకు వెళ్లి 8 మంది మృతి



2

కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం: తలసాని శ్రీనివాస్ యాదవ్

కాంగ్రెస్ అధిష్ఠానం ఏం చేస్తుందో చూడాలి: విజయా రెడ్డి

హైదరాబాద్,

దానం నాగేందర్ ఎన్నిక చెల్లకపోతే తనను ఎమ్మెల్యే ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ నేత, పీజేఆర్ కుమార్తె విజయా రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. తన వాదనను కోర్టు పూర్తిగా విశ్వసిస్తోందని అన్నారు. తనకు హైకోర్టుపై పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల పిటిషన్‌పై తీర్పు రాకుండా ఉప ఎన్నిక నిర్వహించకూడదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావించారు. తన పిటిషన్ పక్కన పెడితే కారణాలు ఏమిటని మళ్లీ తాను కోర్టుకు వెళ్తానని చెప్పారు. అయితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తే అధిష్ఠానం ఏం చేస్తుందో చూడాలని విజయా రెడ్డి పేర్కొన్నారు.

నీ ధైర్యసాహసాలకు దేశం గర్విస్తోంది..

పైలట్ మచ్చార్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్ష

ఇంటర్నెట్ డెస్క్:

ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో తీవ్రంగా గాయపడినా.. ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. శుక్రవారం వీడియో కాల్ ద్వారా మచ్చార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఘటన సమయంలో కాక్‌పిట్‌లో ఎదురైన పరిస్థితులను కెప్టెన్ ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన చూపించిన ధైర్యసాహసాలను మోదీ మరోసారి ప్రశంసించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

'ధైర్యం చూపకపోతే.. 170 మంది ప్రాణాలు పోయేవి': మచ్చార్

వీడియో కాల్‌లో ప్రధాని మోదీతో మాట్లాడిన సందర్భంగా ఘటనకు సంబంధించిన తన అనుభవాన్ని మచ్చార్ వివరించారు. 'ఆ సమయంలో నేను నా ప్రాణాల కోసం పోరాడుతున్నాను. కానీ నేను ధైర్యం చూపకపోతే 170 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతారని అర్థమైంది' అని ప్రధానికి చెప్పినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడినప్పటికీ మచ్చార్ కాక్‌పిట్ తలుపును తెరవగలిగారు. దీంతో సిబ్బంది, ప్రయాణికులు లోపలికి ప్రవేశించి పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు అవకాశం లభించింది.

భారత్ గర్విస్తోంది: ప్రధాని మోదీ

మచ్చార్ చూపిన ధైర్యాన్ని ప్రధాని మోదీ మరోసారి ప్రశంసించారు. అంతకుముందు ఎక్స్ వేదికగా స్పందించిన మోదీ.. కెప్టెన్ స్మిత్ మచ్చార్‌ను "హీరో"గా అభివర్ణించారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో తీవ్రంగా గాయపడినా ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన ధైర్యం, పట్టుదలను కొనియాడారు. ఆయన సాహసం వందలాది ప్రాణాలను కాపాడిందని పేర్కొంటూ.. "కెప్టెన్ మచ్చర్ పట్ల భారత్ గర్విస్తోంది" అని అన్నారు. అంతకుముందు గురువారం మచ్చార్ భార్య, తల్లిదండ్రులతోనూ మోదీ మాట్లాడారు. మచ్చార్, ఆయన కుటుంబానికి భారత దౌత్య కార్యాలయాల నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

9/11 తరహా విషాదాన్ని భారతీయుడు అడ్డుకున్నారు: ప్రధాని మోదీ

ఢిల్లీలో గురువారం జరిగిన యూపీఎస్సీ శతాబ్ది వేడుకల్లోనూ ప్రధాని మోదీ ఈ ఘటనను ప్రస్తావించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత కెప్టెన్ స్మిత్ అద్భుతమైన సహనం, సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రదర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా.. ఒక భారతీయుడు 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నారు" అని మోదీ పేర్కొన్నారు.బుధవారం ఫ్లైదుబాయ్ విమానం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తుండగా కాక్‌పిట్‌లో కెప్టెన్, కో-పైలట్ మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో సుమారు 34 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న బోయింగ్ 737 విమానం నిమిషానికి దాదాపు 23 వేల అడుగుల వేగంతో కిందకు దిగింది. అనంతరం సుమారు 15,600 అడుగుల వద్ద విమానం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు సమాచారం. తీవ్ర గాయాలతో ఉన్నప్పటికీ మచ్చార్ కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలోని టబుక్‌కు మళ్లించారు.

ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశాం

అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ

ఈ పాసుతో సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చు

బస్సు - మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదు

25 లక్షలకు పైగా ప్రయాణికులకు పాసుతో ప్రయోజనం

4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం

మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో ఉమ్మడి కామన్ ట్రావెల్ పాస్ ఈరోజు (శుక్రవారం) నుంచి అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని మెట్రోస్టేషన్లలో ఈ పాస్ జారీ చేస్తారని వెల్లడించారు. ఈ పాసుతో ూ== పరిధిలోని సిటీ బస్సులు, మెట్రోలో ప్రయాణించవచ్చని చెప్పుకొచ్చారు. ఈ కామన్ పాసుపై సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. పరిధిలోని సిటీ బస్సుల్లో ఈ పాస్ చెల్లుబాటవుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. బస్సు - మెట్రోకు ఇక రెండో టికెట్ అవసరం లేదని తెలిపారు. 25 లక్షలకు పైగా బస్సు ప్రయాణికులకు ఈ కామన్ పాసుతో ప్రయోజనం ఉంటుందని చెప్పుకొచ్చారు. 4.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. మెరుగైన లాస్ట్‌మైల్ కనెక్టివిటీపై తాము ఫోకస్ పెట్టామని అన్నారు. ప్రజా రవాణాను ఏకీకృతం చేసే దిశగా కీలక అడుగు వేశామని తెలిపారు. హైదరాబాద్‌ను 'ఫ్లాస్టెస్ట్ సిటీస్'లో ఒకటిగా మార్చడమే జఖ=జు లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.కాగా, ఆర్టీసీ బస్ - మెట్రో రైల్ కలిపి రోజు, నెల వారి పాసులను సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ జారీ చేసింది. ఆర్టీసీ మెట్రో రైల్ జాయింట్ పాసుతో ఆర్టీసీ బస్సు, మెట్రో రైల్లో ప్రయాణించే సదుపాయం కల్పించింది. రోజు వారి పాస్ రూ.400, నెల వారి పాస్ రూ.8500 ఖరారు చేసింది. ఆర్టీసీ బస్సుల్లో ఆన్‌లైన్ టికెటింగ్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. కండక్టర్‌తో పని లేకుండా మొబైల్లోనే టికెట్ పొందే సదుపాయం కల్పించింది. ఫిజికల్ టికెట్ అవసరం లేకుండా మొబైల్లోనే టికెట్ పొందే సదుపాయం తీసుకువచ్చింది. వారం రోజుల పాసును సైతం ఆర్టీసీ తీసుకువచ్చింది. మీ టికెట్ యాప్ ద్వారా మొబైల్లోనే రోజు వారి టికెట్, డే పాస్, వారం, నెల వారి బస్ పాసులను పొందే సదుపాయాన్ని రాష్ట్ర సర్కార్ కల్పించింది.



మెట్రో-ఆర్టీసీ ప్రయాణానికి కామన్ పాస్..

భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆవిష్కరణ

హైదరాబాద్,

భాగ్యనగరంలో మెట్రో, ఆర్టీసీ సేవలకు కామన్ పాస్ అందుబాటులోకి వచ్చింది. ఈరోజు(శుక్రవారం) ప్రజాభవన్‌లో మెట్రో - ఆర్టీసీ కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, వివేక్, అజారుద్దీన్ పాల్గొన్నారు. సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు డబ్బులు ఇచ్చి మరీ వన్ డే ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్‌ను డిప్యూటీ సీఎం కొనుగోలు చేశారు. రేపు(శనివారం) ఉదయం 10 గంటలకు బేగంపేట నుంచి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ ద్వారా మెట్రోలో భట్టి విక్రమార్క, మంత్రులు ప్రయాణం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచలోనే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. భాగ్యనగరం దేశానికి దశదిశలా మారేలా చేస్తున్నామని చెప్పారు.

మోస్ట్ లివబుల్‌సిటీగా హైదరాబాద్..

హైదరాబాద్ మహా నగరంలో ప్రస్తుతం రూ.52,000 కోట్ల పనులు జరుగుతున్నాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ఫేజ్ -2 లో రూ.38,000 కోట్ల మెట్రో పనులు చేపడుతున్నామని చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్ 366 కి.మి లతో... రూ.30, 627 అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. 21 రేడియల్ రోడ్లను అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. మూసి పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. 30వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. హైదరాబాద్‌లో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులనే తిప్పాలని చూస్తున్నామని, ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్‌ను తీసుకొచ్చామని చెప్పారు. హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం: మంత్రి పొన్నం

ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీపై పెరిగిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం తగ్గుతాయన్నారు. ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవలను సమన్వయం చేసి ప్రజలకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఫస్ట్ మైల్ - లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.

ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం

ఆటో డ్రైవర్లు కూడా ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని పొన్నం పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందన్నారు. దాదాపు 12 ఏళ్లుగా పెరగని ఆటో ఛార్జీలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలన చేస్తోందని తెలిపారు. ప్రజలపై అదనపు భారం పడకుండా, ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా ఛార్జీలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని వెల్లడించారు.

ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యం

విజన్ - 2047లో ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యమని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. భవిష్యత్తుతరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామన్నారు. ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ సేవలను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా.. రవాణా రంగ కార్మికులకు మెరుగైన సంక్షేమం ఇదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ.. రేవంత్‌కు చెమటలు పట్టిస్తాం: తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్,

బీఆర్ఎస్ సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెమటలు పట్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు. రేవంత్.. సిద్దిపేటలో కూడా సభ పెడతానంటున్నారని అన్నారు. సిద్దిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్‌కు వచ్చిన మైలేజ్ కంటే నష్టమే ఎక్కువన్నారు.తాము కొడంగల్‌లో పెట్టే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఖైరతాబాద్ బైపోల్స్‌లో వంద శాతం బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారటంతో దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకోని వారు కూడా బైపోల్స్‌లో కసితో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నిక పరిస్థితి వేరని చెప్పుకొచ్చారు. డబ్బులు ఇచ్చినా ఈసారి ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. 'అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసింత సీన్ మేము ఏం చేశాం? బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధం' అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్.. ఈసీ కీలక ఆదేశాలు

ఢిల్లీ,

ఓటర్ల జాబితాలో పేరు లేకపోతే.. ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా భారత ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారించింది. ూ×= ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు.. కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపిక చేసిన వర్గాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించింది.ఇందులో భాగంగా తొలిసారి ఓటు హక్కు పొందనున్న యువతతో పాటు గతంలో ఓటర్ల జాబితాలో పేరు ఉండి ప్రస్తుతం కనిపించని వారు.. ఇప్పటివరకూ ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోయిన అర్హులను గుర్తించనున్నారు. ఈ ప్రక్రియలో పాత ఓటర్ల వివరాలను పరిశీలించడంతో పాటు కొత్తగా అర్హత సాధించిన వారిని కూడా జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని జుజ× స్పష్టం చేసింది. దీంతో ఓటర్ల జాబితాలో అర్హులైన వారి వివరాలు తప్పకుండా ఉండేలా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టనున్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు (దీూా) కీలక పాత్ర పోషించనున్నారు. వారు నేరుగా ఇళ్లకు వెళ్లి అర్హులైన వారిని గుర్తించి.. అవసరమైన వారికి ఫారమ్-6 దరఖాస్తులు పూర్తి చేయించనున్నారు. ప్రతి వారం కనీసం 20 నుంచి 25 మంది అర్హులను పరిశీలించేలా దీూాలకు సూచనలు జారీ చేశారు. ప్రక్రియలో పారదర్శకత కోసం దీూాలు సిద్ధం చేసే జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు (దీూా) అందించాలని జుజ× ఆదేశించింది. మరోవైపు నిరాశ్రయులు, కార్మిక కాలనీలు, అంచున ఉన్న వర్గాలు నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక బూత్ స్థాయి శిబిరాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

మహారాష్ట్రలో విషాదం.. ఈతకు వెళ్లి 8 మంది మృతి

ఇంటర్‌నెట్ డెస్క్:

ఈత సరదా 8 మంది ప్రాణాలను బలి తీసుకుంది. సముద్రంలో సరదాగా ఈత కొడుతున్న విద్యార్థులు ఒక్కసారిగా అలలకు కొట్టుకుపోయారు. చివరకు ప్రాణాలు కోల్పోయారు. మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పుణెలోని అళందిలో ఓ కోచింగ్ సెంటర్‌కు చెందిన 11, 12వ తరగతి విద్ా?ర్థులు.. రాయ్‌గఢ్ జిల్లాలోని దిఘీ సాగరిలో దివేగర్ బీచ్‌కు వెళ్లారు. మొత్తం 48 మంది వచ్చారు. వారిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు టీచర్లు ఉన్నారు.విద్యార్థుల్లో కొంతమంది బీచ్‌లో దిగి ఈత కొట్టడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వచ్చిన అలలు.. 8 మంది విద్యార్థులను సముద్రంలోకి ఈడ్చుకెళ్లాయి. దీంతో భయపడిపోయిన వారి స్నేహితులు బిగ్గరగా కేకలు వేశారు. తమ స్నేహితులు సముద్రంలో కొట్టుకుపోతుండగా నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. వారిని కాపాడాలని బిగ్గరగా అరిచారు.

రంగంలోకి రెస్క్యూ టీం

విద్యార్థుల కేకలు విని టూరిస్టులు, స్థానికులు అప్రమత్తమయ్యారు. వాటర్ స్పోర్ట్స్‌కు చెందిన బహు సాలుంకె, ఆయన బృందం వెంటనే రంగంలోకి దిగారు. కొట్టుకుపోయిన విద్యార్థుల కోసం వారు తీవ్రంగా గాలించారు. అయినా కూడా విద్యార్థుల జాడ తెలియరాలేదు. అలాగే పోలీసులు కూడా బీచ్‌కు చేరుకుని స్థానికుల సాయంతో గాలింపు చేపట్టారు. కొన్ని గంటల తర్వాత విద్యార్థుల మృతదేహాలను కనుగొన్నారు. ఆ మృతదేహాలను సముద్రం నుంచి రికవరీ చేశారు. పోస్టుమార్టం కోసం మృతదేహాలను బోర్లి పంచతన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తమ కళ్ల ముందే స్నేహితులు చనిపోవడంతో విద్యార్థులు తీవ్రంగా విలపించారు. విహారయాత్ర విషాదంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

బీజేపీలో గూటికి సీరియల్ ఆర్టిస్టులు.. ఆహ్వానించిన టీబీజేపీ చీఫ్

హైదరాబాద్,

నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలత సహా పలువురు సీరియల్ ఆర్టిస్టులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అక్రమ సంపాదనల విషయంలో ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు సంపాదించుకోవడం కాదు.. అసలు ప్రజలేం సంపాదించుకున్నారో ఎప్పుడైనా చెప్పారా.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టా బయట పెడతామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా.. ఒక్కరినైనా జైలుకు పంపలేదు.



అవినీతికి పాల్పడడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం కట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది. తమ సమస్యను పరిష్కరించాలని గాంధీ భవన్ వద్ద ధర్నా చేస్తున్న టీచర్లను అరెస్ట్ చేసింది. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతులను పట్టించుకోవాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోంది' అని అన్నారు.



ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ, "జై జవాన్ -- జై కిసాన్" నినాదంతో దేశ రక్షణకు, రైతన్న సంక్షేమానికి బాటలు వేసిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి.దేశానికి వారు అందించిన సేవలు, విలువలు, స్ఫూర్తి చిరస్మరణీయం.
మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులు, జయంతి శుభాకాంక్షలు.
మీ.....
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

డైనమిక్ లీడర్..జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు



నల్లగొండ , అన్వేషనేత్రం :

నిరంతరం ప్రజాసేవకై అంకితమై ఎన్నో సేవలందిస్తూ...రోజువారి దిశగా ప్రజలను చైతన్యవంతులు చేస్తూ...యువతకు ఆదర్శంగా నిలుస్తూ...అలుపెరగని పోరాటంతో అతిపిన్న వయసులో ఎన్నో కార్యక్రమాలు తనదైన శైలిలో రోజువారి దిశగా సోషల్ మీడియా ప్లాట్ఫామ్ నందు అగ్రస్థానంలో ఉంటూ...పిలిచిన ప్రతి పేరంటానికి సకాలంలో కుటుంబ సభ్యుల వలె హాజరైతు.. సమస్య సాధకుడుగా ఏ సమయ సందర్భం అయినా తనవంతు సమస్యను పరిష్కరిస్తూ నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలుస్తూ పదవిని ఆశించకుండా ప్రజాసేవకే అంకితమైతూ గత 15 సంవత్సరాలు నుండి ఎన్నో సేవలు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ..ఇప్పటికి నిరంతరం ప్రజాసేవకే అంకితమైన మన యంగ్ డైనమిక్ లీడర్ భవిష్యత్తు రాజకీయ సింహ కిశోరం.ఏకే ఫౌండేషన్ చైర్మన్ ఉ హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ కు దీర్ఘాయుష్షుతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటూ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



మహాత్మా గాంధీ ఫోటోకు పూల మాలలు వేసి నివాళులర్పించిన రాహుల్ గాంధీ



అన్వేషనేత్రం,హైదరాబాద్ అక్టోబర్ 2 :

ఢిల్లీలో రాజ్ ఘాట్, మహాత్మా గాంధీ సమాధి, వద్ద ఉదయం 7:30 గంటలకు.కాబోయే ఇండియన్ ప్రైమినిష్టర్ రాహుల్ గాంధీ , కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మల్లికార్జున ఖరిగే,కూకట్పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు , మాసన నాగరాజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ యాసి సేల్ రాష్ట్ర కార్యదర్శి,మొదలైన రాష్ట్ర నాయకులు నివాళులు అర్పించారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నల్లగొండ, అన్వేషనేత్రం అక్టోబర్ 2 :

కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎదుట సంఘం జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.62 రకాల కుల వివక్షలను వెలుగులోకి తెచ్చిన ఉద్యమం 1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని నాగార్జున తెలిపారు. ఈ వివక్షలకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి, వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద నిధుల కేటాయింపు, దళితుల స్మశాన వాటికలకు భూమి కేటాయింపు వంటి అంశాల్లో సంఘం పోరాటాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు.జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల అమలుతోపాటు దళితులు, గిరిజనులు, పేదల హక్కుల కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. అయినప్పటికీ నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలు చేసుకున్న వారిపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. భూమి, గట్టు వంటి వివాదాల్లోనూ దళితులు వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

లిసంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించాలిలి

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని నాగార్జున డిమాండ్ చేశారు. హాస్టళ్ల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాలని కోరారు.కుల వివక్షకు తోడు పేదరికం, నిరుద్యోగం దళితుల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నాయని తెలిపారు. దేవాలయాల్లో ప్రవేశం నుంచి ఉద్యోగ ప్రదేశాల వరకు వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

లిరాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.. డాక్టర్ గాదె లింగస్వామి





మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళితులు, గిరిజనులు, పేదలకు పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు. బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడంతో సంక్షేమ కార్యక్రమాలు నీరుగారుతున్నాయని విమర్శించారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లు తొలగించకుండా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని కోరారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. లెక్చరర్, కవి, రచయిత లింగమూర్తి మాట్లాడుతూ చదువు ద్వారానే విజ్ఞానం, సామాజిక చైతన్యం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు సమాజాన్ని అధ్యయనం చేసి, కుల వివక్షకు, మతం పేరుతో జరిగే మారణహోమాలకు వ్యతిరేకంగా ప్రశ్నించే గొంతుకలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం

దళితుల హక్కులు, సంక్షేమం, సామాజిక సమానత్వం సాధించే వరకు కెవిపిఎస్ పోరాటాలు కొనసాగుతాయని నాగార్జున స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారం, విద్యార్థులకు మెరుగైన వసతులు, బడ్జెట్‌లో తగిన నిధుల కేటాయింపు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి డిమాండ్ల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ, సహాయ కార్యదర్శులు కోడిరెక్క మల్లన్న, బొల్లు రవీంద్రకుమార్, ఒంటెపాక కృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కిరణ్‌కుమార్, బొంగురాల వెంకటయ్య, శంకర్, లింగస్వామి, నరేష్, నాగన్న, రాంబాబు, నాగరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ లో కాంగ్రెస్ విజయం ఖాయం : మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ, అన్వేషనేత్రం:

ఖైరతాబాద్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి...జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సాధించిన విజయాన్ని ఖైరతాబాద్‌లోనూ పునరావృతం చేస్తామని ధీమా ఖైరతాబాద్‌లో కాంగ్రెస్ గెలుపుపై మంత్రి ఆశాభావం.ఉపఎన్నిక నోటిఫికేషన్‌పై హైకోర్టును ఆశ్రయించిన విజయారెడ్డి వ్యవహారం ఆమె వ్యక్తిగతమన్న కోమటిరెడ్డి.విజయారెడ్డి కోర్టును ఆశ్రయించడంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మంత్రి కోమటిరెడ్డి వీడియో సమావేశంలో స్పష్టం చేశారు.

ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు.. చైర్మన్ తౌటం ఝాన్సీరాణి



హైద్రాబాద్ అన్వేషనేత్రం:

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర పోరాటానికి, కాంగ్రెస్ పార్టీ, జాతిపిత మహాత్మా గాంధీ రెండు కళ్ళ లాంటి వారిని ప్రతి భారతీయుని హృదయంలో నాటుకుపోయిన విషయాన్ని రూపుమాపాలనే ఉద్దేశంతో దేశ స్వతంత్రం కోసం తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ చరిత్రను వక్రీకరించి, మహాత్ముని సేవలను కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ చరిత్రను రూపుమాపాలని కొన్ని మతతత్వ పార్టీలు పనిగా పెట్టుకోవడం,అందులోని భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఆ పథకాన్ని నిర్వీర్యం చేయడం చాలా దుర్మార్గమైన చర్యగా భావించాలని, అలాంటి వ్యక్తులను,రాజకీయ పార్టీలను,దేశద్రోహులుగా పరిగణించాలని కోరనైనది.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, గట్టు శ్రీధర్, కిన్నెర కృష్ణమూర్తి, కార్యదర్శి జన్ను యాకయ్య, అబ్బరవేణి అనిల్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కనగల్,అన్వేషనేత్రం :

కనగల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు.వారి వెంట నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కనగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దం అనూప్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏమిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ రాజి రెడ్డి, ఆత్మ చైర్మన్ గోలి జగల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

నష్ట నివారణలో ఇసి



ఎన్నికల ప్రధాన కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం బయటపడి తీవ్ర సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ, విపక్షాలు ఆందోళనకు దిగడం, ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఏర్పడడంతో ఎన్నికల కమిషన్ తన అప్రతిష్ఠను నివారించుకునే చర్యలు చేపట్టింది. ఈమేరకు శనివారం ఎన్నికల సంఘం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటనలో కమిషనర్ల ఫిర్యాదులను కొంతవరకు అంగీకరించింది. ఇకపై సమావేశాలకు ముందే అజెండాను పంపుతామని, సమావేశాల తరువాత మినిట్స్ (నిర్ణయాల వివరాలను) అందజేస్తామని, తదితర వివరణలతోపాటు 'సర్' లో లోపాలు ఉన్నాయని పరోక్షంగా అంగీకరించింది. ఓటరు జాబితానుంచి ఎవరి పేరైనా తొలగించినట్టయితే వారిని తిరిగి జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు సూచించింది. అయితే 'పశ్చిమబెంగాల్‌లో న్యాయాధికారులు చేర్చిన ఓటర్లను తొలగించేందుకు 16.1లక్షల అప్పీళ్లను ఎవరు అనుమతించారు?' అని ఎన్నికల కమిషనర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు అడిగిన ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేకపోవడం గమనార్హం. జ్ఞానేశ్ కుమార్ నేతృత్వం లోని ఎన్నికల కమిషన్ 'సర్' ప్రక్రియ ద్వారా ముసాయిదా ఓటర్ల జాబితాలనుంచి 13కోట్లకు పైగా పేర్లను తొలగించింది. స్వయంగా అర్హులైన ఓటర్లను నమోదు చేయాల్సిన ప్రభుత్వ బాధ్యతను ఓటర్లపైనే మోపుతున్నారన్న విమర్శలు వచ్చాయి అంటే పేర్లను ముందుగా తొలగించి, తరువాత వాటిని ధ్రువీకరించే విధానం అమలైంది. తిరిగి ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకోవడానికి ఓటర్లపై కఠినమైన, భారమైన నిబంధనలు విధిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా (సర్) రాజ్యాంగబద్ధమైనదా కాదా అనే విషయంపై సుప్రీం కోర్టు నెలల తరబడి నిర్ణయం తీసుకోకపోవడంతో కొన్ని లోపాలు చోటుచేసుకున్నాయి. చివరకు మే 27న కోర్టు తీర్పు ఇచ్చే సమయానికి బీహార్, పశ్చిమబెంగాల్, రెండో దశలోఉన్న ఇతర రాష్ట్రాల్లో 'సర్' ప్రక్రియ అప్పటికే ప్రారంభమై, వాస్తవ పరిస్థితిని మార్చేసింది. సుప్రీం కోర్టు తీర్పు ఎడిఎం జబల్‌పూర్ కేసులో ప్రభుత్వం పట్ల కోర్టు చూపిన విధేయతను గుర్తు చేసేలా ఉందన్న విమర్శలు తలెత్తాయి. 'సర్'ను ఆచరణలో ఎలా అమలు చేశారన్న దానికంటే సిద్ధాంతపరంగా ఎలా ఉండాలో కోర్టు చూసింది. అసాధారణమైన, నిర్దిష్టమైన సందర్భాల్లో మాత్రమే చేయాల్సిన ఓటర్ల జాబితా సవరణ నిబంధనను, రాష్ట్రవ్యాప్తంగా భారీస్థాయిలో సవరణ చేయడానికి అనుమతిగా భావించారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్నవారు అర్హులేనని నిరూపించాల్సిన అవసరం లేదని చెప్పినప్పటికీ, సర్ ద్వారా వారు మళ్లీ తమ అర్హతను నిరూపించుకోవలసి వచ్చింది. అలాగే 1995 నాటి సుప్రీం కోర్టు తీర్పులో ఓటర్ల జాబితాలో ఎవరి పేరునైనా తొలగించడానికి వ్యక్తిగత కారణం ఉండాలని వెల్లడించిన విషయాన్ని కూడా ఇప్పటి సుప్రీం కోర్టు తీర్పు పక్కన పెట్టిందని విమర్శలు వస్తున్నాయి. పశ్చిమబెంగాల్ లోని ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చిన అప్పీళ్లలో 90 శాతానికి పైగా, అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కొన్ని నెలల తర్వాత తొలగించబడిన ఓటర్లను మళ్లీ ఓటర్ల జాబితాలో చేర్చారు. అలాగే ఢిల్లీలోని మూడోవంతు నియోజకవర్గాల్లో, ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల సంఖ్య 2025లో వాస్తవంగా ఓటు వేసిన వారికంటే తక్కువగా ఉంది. ఢిల్లీలో ఆగస్టు 31న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో 97.5లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 31.6 లక్షల మందికి రెండు కారణాల కింద నోటీసులు జారీ చేశారు. ఒకటి ఓటరు వివరాలను సంబంధిత పాత రికార్డులతో సరిపోల్చలేకపోవడం, రెండోది తార్కిక వ్యత్యాసాలు. రెండోది.. ఓటరు వివరాల్లో కొన్ని అసంగతలు ఉండడం. దీంతో 31.6లక్షల మంది ఓటర్లు ఇఆర్ఒ, ఎఇఆర్ఒ కార్యాలయాలకు స్వయంగా వెళ్లాల్సి వస్తుందేమో అన్న ఆందోళన ఏర్పడింది. అయితే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వెల్లడించిన వివరాల ప్రకారం బూత్‌లెవెల్ అధికారులు (బిఎల్ఒ) ఓటర్ల ఇళ్లకే వెళ్లి వివరాలను పరిశీలిస్తారు. అత్యవసరమైన, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావలసి ఉంటుంది. అంటే పౌరుడు ఇబ్బందులు పడుతూ అధికారులను సంప్రదించాల్సిన పరిస్థితి లేకుండా సంస్థే పౌరుడు దగ్గరకు వెళ్లే విధానం అమలవుతుంది. వెనుక గొయ్యి ూానజవతీఅంవఎవత్ అయితే ఈ పనిని కేవలం 14,000 మంది బూత్ లెవెల్ అధికారులు ఎలా నిర్వహిస్తారనేది ఆందోళన కలిగించే విషయం. రాత్రుళ్లు షెల్టర్లలో నివసించే వారు, కూలీలు, పేదలు, నిరాశ్రయులు, మొదలైన వారి వివరాల నమోదు కోసం తగిన హెల్ప్ డెస్కులు, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని ఎన్నికల కమిషన్ చెబుతోంది. మరి ఇది ఎలా అమలవుతుందో చూడాలి. మరో ముఖ్యమైన ఓటరు సమస్య ఫారం 6. ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునే ప్రతి పెద్దవారు ఈ ఫారమ్‌ను నింపాలి. ఆన్‌లైన ఫారమ్ 6 లో కొత్త ఓటర్లు తమ తల్లిదండ్రులు, లేదా తాతయ్య, అమ్మమ్మలు చివరి 'సర్'కు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఉన్నారా? అన్నది ప్రకటించాలి. అయితే కొత్త ఓటర్లు ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండానే ఫారమ్ 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

ముంబయి :

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం



వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

ముంబయి :

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళొరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు, అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఘ్ఞ% - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..


రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి :

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.





ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ జయంతి
ఈ సందర్భంగా ఇవే వారికి మా ఘననివాళులు.

యూత్ ఎంపవర్‌మెంట్ ఫెస్ట్ - 2026 పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్,అన్వేషనేత్రం అక్టోబర్ 2 :

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ లో పసలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 18న నిర్వహించనున్న యూత్ ఎంపవర్‌మెంట్ ఫెస్ట్ - 2026 కార్యక్రమ పోస్టర్లను నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. యువతను విద్య, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వం, నాయకత్వ లక్షణాల ద్వారా సాధికారత కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే గారికి వివరించారు.ఈ సందర్భంగా పసలా ఫౌండేషన్ ప్రతినిధులు ,ఫాదర్ జూలియన్, పీఆర్ డైరెక్టర్ ఉ స్పోక్స్ పర్సన్ చిలువేరు శంకర్,రీజినల్ మేనేజర్ పసలా విజయానంద్ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి అక్టోబర్ 18న జరిగే ఫెస్ట్ కు అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. పసలా ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.

పట్టభద్రుల ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ ఓటు నమోదు ఫారం ఫిల్ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, అన్వేషనేత్రం అక్టోబర్ 2:



నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకున్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం.నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటును ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నమోదు చేసుకున్నారు.పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, పట్టభద్రుల ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకునేలా చూడాలని కార్యకర్తలకు,నాయకులకు సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



దేవకమ్మ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం





నకిరేకల్, అన్వేషనేత్రం అక్టోబర్ 2 :

నార్కెట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంకు చెందిన మాజీ వార్డు సభ్యులు చికుల్ల శివకుమార్ తల్లి చికుల్ల దేవకమ్మ ఇటీవల మరణించగా,ఆమె దశదిన కర్మ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కళ్లజోడుల పంపిణీ

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి..మండల అధ్యక్షులు గాయం శ్యామ్ సుందర్

నార్కెట్పల్లి,అన్వేషనేత్రం అక్టోబర్ 2:



కంటి పరీక్షలు నిర్వహించుకున్న లబ్ధిదారులకు ఉచిత కళ్లజోడుల పంపిణీ కార్యక్రమం నేడు ఉదయం 11:00 గంటలకు నార్కెట్ పల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రియతమ నాయకులు, నకిరేకల్ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేముల వీరేశం విచ్చేసి,వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉచిత కళ్లజోడులు పంపిణీ చేయనున్నారు.కావున లబ్ధిదారులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,ఎన్ఎస్యుఐ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా
నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు.

మహనీయుల చిత్రపటాలకు ఘన నివాళులు రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం:

తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర గాంధీ భవన్ లో ప్రపంచానికి ఆ హింస సిద్ధాంతాన్ని అందించిన మహనీయులు మహాత్మా గాంధీ జయంతి,దేశ సమానత్వం చాటిన మహనీయులు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల కార్యక్రమం లో తెలంగాణ టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పలువురు రాష్ట్ర మంత్రులు,ఇతర ముఖ్య నేతలతో కలిసి జయంతి



వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి.ఈ సందర్భంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, అహింసా, సత్యాగ్రహం అనే మార్గాన్ని చూపిన దార్శనికుడు, భారత జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు.. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేత : ఎమ్మెల్యే వేముల వీరేశం






నకిరేకల్, అన్వేషనేత్రం అక్టోబర్ 2:

విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం.
ఉద్దీపణ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, పేద విద్యార్థులకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.







జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు

టియూడబ్ల్యూజే (ఐజెయు) ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష, సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో, సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్:02 (అన్వేషనేత్రం):

దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని టి యు డబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) దేశవ్యాప్త డిమాండ్ల దే నిర్వహించాలన్న పిలుపుమేరకు ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్ష





చేపట్టి, కొత్త బస్టాండ్ వద్ద రాస్తారోకో చేసి, భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు రాసిన వినతి పత్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని అవలంబిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు వర్తింపచేయాలని, హెల్త్ కార్డులు, ఆరోగ్య భద్రత, కల్పించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని, రైల్వే పాసులను కూడా యధావిధిగా అమలు చేయాలని, వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు కనీస వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. టి యు డబ్ల్యూ జే ఐజే యు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు లు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు సమాజంలో రోజురోజుకు గౌరవం లేకుండా పోతుందని, ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, దాడులు నియంత్రణకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమాలలో టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ, జిల్లా కోశాధికారి గుంటూరు రాము, దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్షుడు బాదే రాము, సీనియర్ జర్నలిస్టులు వర్ధెల్లి అరుణ కృష్ణ, నరసింహస్వామి, ఎలుక రామ్ రెడ్డి, దుబ్బాక మల్లారెడ్డి, సుంకరబోయిన వెంకటయ్య, ధనియాకుల వెంకటేశ్వర్లు, పల్లె మణి బాబు, మర్రెడ్డి, కందుకూరి యాదగిరి, జి ఎస్ రెడ్డి, విక్రమ్, తల్లాడ చందన్, బైరబోయిన వెంకటేశ్వర్లు, షేక్ రషీద్, కందుల నాగరాజు, శిగ సురేష్, ఉయ్యాల నరసయ్య, కొండ్లె కృష్ణయ్య, వేణు, సుధాకర్, శ్రీరంగం వెంకన్న, సోమేశ్ గౌడ్, మామిడి శంకర్, పులుసు నాగరాజు, గుడిపూడి రామకృష్ణ, బిగ్ టీవీ రామకృష్ణ, మహా న్యూస్ సురేందర్, జలగం మధు, తండు వెంకన్న, దుర్గం బాలు, అయోధ్య రెడ్డి, యో యో టివి శంకర్, జహీర్, వల్దాస్ శంకర్, పాషా, రామచంద్ర రాజు,గుండాల లింగయ్య, లతీఫ్, అజీజ్, జానీ పాషా, జలీల్, సయ్యద్, రాంబాబు, రామకృష్ణ, మీరా, రవి, మధు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుల్లెట్ ట్రైన్ కోసం జరుగుతున్న మౌన దీక్షకు జర్నలిస్టులు సంఘీభావం తెలిపారు.

గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అహింస, సత్యం, సమానత్వమే బాపూజీ చూపిన మార్గం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 2 (అన్వేషనేత్రం):

మహాత్మా గాంధీ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న బాపూజీ



విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం



మీడియాతో మాట్లాడుతూ.. శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వరాజ్యం సాధించకముందే కుల వివక్షకు వ్యతిరేకంగా, మతసామరస్య సాధనకు, అన్ని మతాలను గౌరవించేలా ఆయన ఉద్యమించారని పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని గాంధీజీ విశ్వసించారని చెప్పారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మూసీ సమీపంలో 'గాంధీ సరోవర్' ప్రాజెక్టు పేరుతో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంకల్పించిందన్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కూడా గాంధీజీ చూపిన మార్గంలో నడిచారని, గ్రామపంచాయతీల నిధులను నేరుగా సర్పంచుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దక్షిణాఫ్రికాలో కుల, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా గాంధీ, అనంతరం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీగా జన్మించి మహాత్మా గాంధీగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. అహింసా మార్గంలో పోరాడితే విజయం సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. సమానత్వం, లింగ సమానత్వం, నవ సమాజ నిర్మాణానికి గాంధీజీ ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో గాంధేయ భావజాలం ప్రతిబింబిస్తోందన్నారు. నిరుపేదలు, అవసరమైన వారికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చూడటం ద్వారా గాంధీజీ ఆశయాలను ఆచరణలోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు. నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అహింస, సత్యం అనే ఆయుధాలతో బాపూజీ దేశానికి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. కార్పొరేటర్ కవిత కార్యక్రమంలో మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, దేవరకొండ ఉప కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్‌మావి, నల్లగొండ ఆర్డీవో వై. అశోక్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, స్థానిక తహసీల్దార్ పరశురాం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జర్నలిస్టుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఎన్నికల హామీలను అమలు చేయాలి.. ఇళ్ల స్థలాలు, ఇళ్లతోపాటు నగదు రహిత వైద్యం అందించాలి

జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

నల్లగొండ,అక్టోబర్ 2 (అన్వేషనేత్రం):

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. ఐజేయూ పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ రామగిరి సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సుదీర్ఘకాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన





సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేసి, ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ రూపొందించి, హామీలను కాలపరిమితిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ అశ్వక్ అహ్మద్, చిన్న పత్రికల జిల్లా అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు మాదరి యాదగిరి, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి యాదగిరి, ప్రచార కార్యదర్శి కె. జగదీశ్వరాచారి, ఊర రమేష్, ఉయ్యాల లింగయ్య, ఎండీ ఖుద్దూస్, దేవరకొండ యాదగిరి, డి. సైదులు యాదవ్, చేపూరి రవి, ఎండీ సయ్యద్, చింత యాదయ్య, టి. దశరథ, సోమచంద్రశేఖర్, మేకల వెంకట్‌రెడ్డి, ఎండీ సలీం, టి. సత్తిరెడ్డి, కట్ట సుధాకర్, చిలుముల నరేందర్, ఆర్. ఆకాష్, కె. శ్రీనివాస్‌గౌడ్, ఎన్. సుధాకర్, బి. రామకృష్ణ, ఎన్. నాగరాజు, టి. శంకర్, కె. నరసింహస్వామి, వెంకట్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఈ. సందీప్, కంది సూర్యనారాయణ, వి. కిరణ్, బి. స్వామి, గంగాధర వెంకటేశ్వర్లు, తిరుమలేష్, చెనగోని గిరిప్రసాద్, గుడిపాటి శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధి జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్:02 (అన్వేషనేత్రం):

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యువజన సంఘం సహకారంతో గాంధీ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జడ్పీ హైస్కూల్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలా మహాదేవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో వున్న మరొకరి ప్రాణం కాపాడవచ్చని అన్నారు. రక్తాన్ని తయారు చేయలేమని,కేవలం ఒక వ్యక్తి నుండి స్వీకరించిన రక్తాన్ని మరొకరికి అందించగలుగుతామని కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 30 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ,కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు మాడుగుల నవీన్, సెక్రెటరీ బోనాల నాగరాజు, ట్రెజరర్ బచ్చు జగన్, ఆర్యవైశ్య నాయకులు బండారు రాజా, కర్నాటి కిషన్, వెంపటి సురేష్, తోట శ్యామ్,తప్సీ గాంధీ,చల్లా లక్ష్మీకాంత్, గోపారపు రాజు, డోగుపర్తి ప్రవీణ్, సోమ ప్రవీణ్, సుమన్ వెంకన్న, మిట్టపల్లి రమేష్, కక్కిరేణి ప్రసాద్, బిక్కుమల్ల సంతోష్, వీర్లపాటి వెంకన్న, చల్లా సత్యనారాయణ, గుడిపాటి రమేష్, పబ్బతి



ప్రవీణ్ పబ్బతి వేణుమాధవ్, దేవరశెట్టి నాగరాజు, బ్రాహ్మణపల్లి సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, బొల్లం సురేష్ , లకుమారపు పద్మజ, బెలిదె లక్ష్మి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



మహనీయుల బాటలో పయనిద్దాం

జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్:02 (అన్వేషనేత్రం):

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

మహాత్ముని అహింసా మార్గమే జగత్తుకు శరణ్యం

భారతదేశ సార్వభౌమాధికారానికి, సాంస్కృతిక వైభవానికి మూలస్తంభాలుగా నిలిచిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల మహనీయుల బాటలు వారి ఆదర్శాలు ఎప్పటికీ ఆచరణీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యగ్రహం అనే ఆయుధాల ద్వారా గాంధీజీ ప్రపంచానికి చాటిచెప్పారని గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం వంటి చిన్న పిలుపుతో దేశ ప్రజలందరినీ ఏకం చేసిన మహాత్ముని మార్గదర్శకత్వం







ఎనలేనిదని కొనియాడారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే బలమైన భారత్ సాధ్యమవుతుందన్న గాంధీజీ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ రక్షణ, ఆహార భద్రతలో రైతులు, సైనికుల పాత్రను గుర్తించి 'జై జవాన్ – జై కిసాన్' నినాదాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ధైర్యంతో దేశాన్ని నడిపించిన శాస్త్రి గారి జీవితం నవతరానికి స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. ఈ మహానాయకుల ఆదర్శాలను భావితరాలకు అందిస్తూ, వారు చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రాగి ఉపేందర్ రావు, ఆడిటర్ ఆఫీసర్ శ్యామ్సుందర్ ప్రసాద్, డిసిఓ శ్రీరామ్, డిఎం సివిల్ సప్లైస్ శ్రీధర్ రెడ్డి, డిబిసిడిఓ విశాల్, ఏడి ఫిషరీస్ ఆంజనేయ శర్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్,అన్వేషనేత్రం :

నకిరేకల్: జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా నకిరేకల్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో



ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ..!!మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, సహనం మార్గాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధింప చేసిన ఘనత గాంధీ కే దక్కుతుంది.

-- పియం శ్రీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి.



పాల్వంచ అన్వేషనేత్రం:- అక్టోబర్, 02.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధింప చేయడానికి గాంధీ చూపిన అహింసా మార్గమే ప్రధాన కారణమని వక్తలు పేర్కొన్నారు.మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి పంచాయితీ లోని పీయం శ్రీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన శాంతి,అహింసా మార్గాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.క్విట్ ఇండియా ఉద్యమం గురించి తెలిపారు.గాంధీ అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణ కుమార్, ఉపాధ్యాయులు సరోజిని,నర్సయ్య,సీతారాములు,రవి పేరెంట్స్ కమిటి అధ్యక్షుడు కొప్పుల రాము, సెక్రటరీ రాంబాబు,పాఠశాల కో ఆర్డినేటర్ శనగ రామచందర్ రావు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం -- కొత్వాల



పాల్వంచ అన్వేషనేత్రం:

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాచౌక్‌లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు కొత్వాల శ్రీనివాసరావు హాజరై జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్న పత్రికలు, ఎంప్యానెల్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల సమస్యతో పాటు ఇతర సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే, ఐజేఎం నాయకులు జాగు వెంకటరత్నం, జనుమాల రమేష్, ఎస్. శ్రీనివాసరావు, బీవీ రమణారెడ్డి, అబ్బురాం, శంకర్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మండే హన్మంతరావు, చీకటి కార్తీక్, కొండం వెంకన్నగౌడ్, సాదం రామకృష్ణారావు, వై. వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, కె. లక్ష్మణ్, వై. శ్రీనివాసరెడ్డి, పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.

డి అడిక్షన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డి అడిక్షన్ స్పెషలిస్ట్, ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ మీలా శ్రవంతి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 02 (అన్వేషనేత్రం):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రేష్ట ఆసుపత్రిలో డి-అడిక్షన్ వైద్య సేవలు ప్రారంభమయ్యాయని సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డి-అడిక్షన్ స్పెషలిస్టు, ప్రముఖ సైక్రియాట్రిస్టు డాక్టర్ మీలా శ్రవంతి అన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రేష్ట ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో ఆమె మాట్లాడారు. డి-అడిక్షన్ వైద్య సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తమ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంబించడంతో పాటు డి -అడిక్షన్ సెంటర్ను కూడా ఏర్పాటు చేశామన్నారు. మానసిక వత్తిడితో పాటు భయం, గుండె దడగా ఉండడం, అసాధారణ ప్రవర్తన, లేని శబ్దాలకు కలవరపడడం వంటి రుగ్మతలకు సరైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. మందు, సిగరేట్, ఇతర మత్తు పదార్థాలకు, ఫోన్, ఇంటర్నెట్కు బానిసలు కావడం, చిన్నారుల్లో మానసిక ఎదుగుదల లేకపోవడం, వాళ్ళలో వాళ్ళు మాట్లాడుకోవడం నవ్వుకోవడం, అర్థం చేసుకోలేకపోవడం వంటి వాటిని ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా సరి చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి వారిని డి-అడిక్షన్ సెంటర్లో ఉంచి వారం రోజుల్లో నయం చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మానసిక రుగ్మతలతో పాటు ఆర్థోపెడిక్ విభాగంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్థోపెడిక్ డాక్టర్ మీలా సందీప్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆదర్శంగా తీసుకోవాలి

పాల్వంచ అన్వేషనేత్రం, అక్టోబర్ 2:

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని పాల్వంచ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందిరా కాలనీ-- హమాలీ కాలనీ బైపాస్ రోడ్డులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ అనుసరించిన సత్యాగ్రహం, అహింస, శాంతి మార్గాలు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని



పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలను, దేశ ప్రజలకు ఆయన అందించిన స్ఫూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగిరెడ్డి భువన సుందర రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కొత్వాల శ్రీనివాసరావు, చీకటి కార్తీక్, జలీల్, బాలు నాయక్, సాదం రామకృష్ణ, జాలే జానకి రెడ్డి, మహిపతి రామలింగం, కొండం వెంకన్న, డాక్టర్ బీయస్ రావు, సుగుణ రెడ్డి, మణి, భవిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడటమే ప్రజాస్వామ్య పరిరక్షణ

ఎస్ఐఆర్‌పై పారదర్శకత అవసరం.. అర్హులైన ఓటర్ల పేర్లు పునరుద్ధరించాలి

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై నిష్పాక్షిక విచారణ జరపాలి:

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పొన్న కైలాష్ నేత

నల్లగొండ, అక్టోబర్ 2 (అన్వేషనేత్రం):

ఓటు హక్కు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పొన్న కైలాష్ నేత తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి 8 వరకు 'ప్రజాస్వామ్య పరిరక్షణ వారం' నిర్వహిస్తున్న సందర్భంగా నల్లగొండలోని యాదవ భవన్‌లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడితే వారి ఓటు హక్కుపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడినట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశోధనాత్మక కథనం వెల్లడించింది. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు పలు నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. ఎన్నికల సంఘం మాత్రం గత ఏడాది తీసుకున్న నిర్ణయాలన్నీ పూర్తి



కమిషన్ ఏకగ్రీవ నిర్ణయాలేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత పాటించాలని, తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను పరిశీలించి తిరిగి చేర్చాలని కైలాష్ నేత డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా రాజ్యాంగానికి, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై వచ్చిన ఆరోపణలు, అభ్యంతరాలపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యత నిర్ధారణ అయితే రాజ్యాంగబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని కోరారు. ఓటర్ల జాబితాలో జరిగిన మార్పుల పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువత, ప్రజాసంఘాలు, మేధావులు, జర్నలిస్టులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 5న అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు, 7న నల్లగొండ క్లాక్‌టవర్ నుంచి గాంధీ విగ్రహం వరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటు మన హక్కు, ఓటు హక్కు రక్షణే ప్రజాస్వామ్య రక్షణ అనే నినాదంతో కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర పరిశీలన జరగాలని, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం కలిగేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, ఎండి అజీజ్, మట్టపల్లి నాగరాజ్, అసంత సాయికుమార్, దండంపల్లి శంకర్, దీపంగి అశోక్, మధగోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆన్లైన్లో టికెట్ బుక్ చేసుకోవచ్చు

సూర్యాపేట డిపో మేనేజర్ వి. సునీత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్:02(అన్వేషనేత్రం):

సూర్యాపేట నుండి హైదరాబాద్ కు ప్రతి 15 నిముషాలకు ఒక బస్ ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రీజినల్ మేనేజర్ నల్గొండ వారి సూచనల మేరకు దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆన్లైన్ ద్వారా బస్ టికెట్ రిజర్వేషన్ సౌకర్యం పొందవచ్చునని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ ని 7 డిపోలలో రిజర్వేషన్ సౌకర్యం కలదని చెప్పారు. శ్రీశైలం డీలక్స్ బస్సు సూర్యాపేట నుండి ప్రతి రోజు ఉదయం 06:50 మరల 9.30కి బయలుదేరుతందని తెలిపారు. ఈ బస్సు నల్గొండ, దేవరకొండ, అచ్చంపేట మీదుగా శ్రీశైలం వెళ్తుందని ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆలాగే శ్రీశైలం నుండి ఉదయం 4.30కు, మరల మధ్యాహ్నం 03:00 కి సూర్యాపేట కు బస్సులు ఉన్నాయని అన్నారు. మరిన్ని వివరాలకు 7382943819 చరవాని ద్వారా సంప్రదించాలని కోరారు.



అక్టోబర్ 4న స్వేరోస్ జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి

స్వేరోస్ జిల్లా మాజీ అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 02 (అన్వేషనేత్రం):

అక్టోబర్ 4 న స్వేరోస్ సైన్యం జిల్లా నూతన కమిటీ ఎన్నికను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు చిలక బత్తిని వీరయ్య ఆదేశానుసారం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయ సాధన కోసం స్వేరోస్ సూర్యాపేట జిల్లా స్వేరోస్ కమిటీ నిర్మాణానికై స్వేరోస్ సైన్యం ఒక శక్తి లా పనిచేసే భావిభరత పౌరులకు దిక్సూచిగా నిల్వాలని భవిష్యత్తు యువతరానికి స్ఫారో సైన్యం బాటలు వేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ 4న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించబోయే స్వేరోస్ నూతన కమిటీని విజయవంతం చేసి సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు శుక్రవారం ఆయన ఒక ప్రకటన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ జిల్లా మండల గ్రామాల్లో ఉన్నటువంటి స్వేరోస్ సైన్యం వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.



గాంధీజీ ఆశయాలే నేటి సమాజానికి మార్గదర్శకం...

సత్యం, అహింస, సేవా మార్గాలను ఆచరించాలి:

గ్రామీణాభివృద్ధి అధికారి యెర్రబెల్లి శేఖర్‌రెడ్డి పిలుపు

నల్లగొండ, అక్టోబర్ 2 (అన్వేషనేత్రం):

సత్యం, అహింస, మానవతా విలువలను జీవితాంతం ఆచరించిన మహాత్మా గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యెర్రబెల్లి శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన, ఆపన్న వర్గాలకు అండగా నిలవడంతోపాటు వృద్ధులు, దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా గాంధీజీ చూపిన సేవా మార్గాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. నల్లగొండలోని మదర్ తెరిసా హోమ్‌లో వైఎంసీఏ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి అధికారి యెర్రబెల్లి శేఖర్‌రెడ్డి, అదనపు ఎస్పీ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి




నివాళులర్పించారు. అనంతరం హోమ్‌లోని వృద్ధులు, మానసిక దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సత్యం, అహింస, సేవా స్ఫూర్తి సమాజంలో శాంతి, సామరస్యాలకు పునాది అని అన్నారు. గాంధీజీని జయంతి రోజున స్మరించుకోవడంతోపాటు ఆయన ఆశయాలను నిత్యజీవితంలో ఆచరించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాజకీయ విభాగం ప్రధాన కార్యదర్శి పసల శౌరయ్య, వైఎంసీఏ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, న్యాయవాది మహమ్మద్ మసీయుద్దిన్, అయూబ్‌ఖాన్, సామ్యూల్ ఎల్లోయ్, మదర్ తెరిసా హోమ్ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



మహిళల ట్రాప్ షూటింగ్‌లో భారత్‌కు తొలి వ్యక్తిగత స్వర్ణం!

ప్రస్తుత సీజన్‌లో భారత శిబిరంలో నెలకొన్న వ్యక్తిగత విభాగపు స్వర్ణ పతక లోటును భర్తీ చేస్తూ స్టార్ షూటర్ నీరూ దండా చరిత్ర సృష్టించారు. మహిళల ట్రాప్ షూటింగ్ వ్యక్తిగత విభాగంలో తిరుగులేని ప్రదర్శనతో అగ్రస్థానంలో నిలిచిన ఆమె, బంగారు పతకాన్ని ముద్దాడారు. ఈ విజయంతో 2026 ఆసియా క్రీడల్లో భారత్‌కు ఐదో స్వర్ణ పతకం లభించినట్లయింది. లక్ష్యాన్ని గురిచూసి కొట్టడంలో అద్భుత నైపుణ్యాన్ని కనబరిచిన నీరూ దండా ఫైనల్స్‌లో ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. అంతకుముందు జరిగిన మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్ ఈవెంట్‌లోనూ నీరూ రజత పతకం సాధించిన భారత జట్టులో సభ్యురాలిగా ఉన్నారు. ఆషిమా అహ్లావత్, మనీషా కీర్‌లతో కూడిన భారత త్రయం అద్భుత సమన్వయంతో రజతాన్ని కైవసం చేసుకోగా, వ్యక్తిగత విభాగంలో నీరూ ఏకంగా స్వర్ణాన్ని సాధించి తన పతక స్థాయిని పెంచుకున్నారు. ఈ క్రీడల్లో అంతకుముందు భారత్ సాధించిన నాలుగు స్వర్ణాలు కూడా జట్టు విభాగాల్లోనే వచ్చాయి. మహిళల క్రికెట్ ఫైనల్ పోరులో హర్మన్‌ప్రీత్ సేన సాధించిన చారిత్రక విజయం దేశానికి తొలి పసిడిని అందించగా, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్, కమల్‌జీత్ జంట రెండో బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. ఇక సంప్రదాయ క్రీడ కబడ్డీలో పురుషుల, మహిళల జట్లు రెండూ ఎదురులేని ఆధిపత్యంతో బంగారు పతకాలను భారత్ ఖాతాలో చేర్చాయి. ఇప్పటివరకు వచ్చిన పసిడి పతకాలన్నీ టీమ్ ఈవెంట్స్‌లోనే కావడం గమనార్హం. అయితే నీరూ దండా సాధించిన ఈ విజయంతో వ్యక్తిగత విభాగంలోనూ భారత్‌కు స్వర్ణ బోణీ పడింది. ఈ విజయంతో పతకాల పట్టికలో భారత స్థానం మరింత మెరుగైంది. భారత్ ఒక స్థానం ముందుకు ఎగబాకి ప్రస్తుతం 11వ స్థానానికి చేరుకుంది. భారత్ ఖాతాలో ఇప్పటివరకు 5 స్వర్ణాలు, 21 రజతాలు, 21 కాంస్య పతకాలు కలిపి మొత్తం 47 పతకాలు చేరాయి. వ్యక్తిగత విభాగంలో చారిత్రక స్వర్ణం అందించిన నీరూ దండాపై దేశవ్యాప్తంగా క్రీడా వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

జట్టులోని వాతావరణం నచ్చకనే కోహ్లీ రిటైర్మెంట్

మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. జట్టులోని వాతావరణం నచ్చకనే రిటైర్మెంట్ ప్రకటించాడని అభిప్రాయపడ్డాడు. గతేడాది తనకు ఎంతో ఇష్టమైన టెస్ట్ క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ ఆకస్మికంగా తప్పుకున్నాడు. అతని నిర్ణయం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అనేక సందేహాలకు తావిచ్చింది. తన నిర్ణయానికి ముందే విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ ఆడాడు. టెస్ట్ క్రికెట్‌లో కొనసాగేందుకు ఆసక్తి చూపించాడు. కానీ అంతలోనే ఏమైందో ఏమో తెలియదు కానీ.. సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. మానసిక ఒత్తిడితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలు ఇంటర్వ్యూల్లో కోహ్లీ చెప్పాడు. తాజాగా కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. పరోక్షంగా గంభీర్‌పై ఆరోపణలు గుప్పించాడు.' టెస్ట్ రిటైర్మెంట్ గురించి విరాట్ కోహ్లీ ఇంటర్వ్యూలు చూసినప్పుడు నాకు ఒక విషయం అర్థమైంది. అతని ముఖంలో కొంత నిరాశ కనిపించింది. ఫామ్ బాగాలేకపోయినా.. అతను విరాట్ కోహ్లీ. వన్డేల్లో కూడా అతను ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. అతని ఇంటర్వ్యూలను బట్టి చూస్తే.. జట్టు వాతావరణం నచ్చకనే రిటైర్మెంట్ ప్రకటించినట్లు అనిపిస్తోంది. జట్టులో విరాట్ కోహ్లీకి తగిన ప్రాధాన్యత, మద్దతు లభించడం లేదని అతను భావించినట్లు అనిపించింది. అతను గనుక కొనసాగించి ఉంటే.. కచ్చితంగా పూర్వ వైభవం అందుకునేవాడని నా అభిప్రాయం. రీఎంట్రీకి అతను పెట్టింది పేరు.'అని కైఫ్ అభిప్రాయపడ్డాడు. టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగుల మైలురాయి అందుకోకూండానే విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడు. మరో 770 పరుగులు చేస్తే ఈ ఫీట్ సాధించేవాడు. తన కెరీర్‌లో 123 టెస్ట్‌లు ఆడిన కోహ్లీ 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలతో పాటు 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2011లో వెస్టిండీస్‌తో టెస్ట్ క్రికెట్ ప్రారంభించిన కోహ్లీ.. కెరీర్ ఆరంభంలో తడబడ్డాడు. జట్టులో కూడా చోటు కోల్పోయాడు. 2011-12 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో సత్తా చాటాడు. 2014లో ధోనీ వారసుడిగా టెస్ట్ బాధ్యతలు అందుకున్నాడు. కోహ్లీ సారథ్యంలో భారత్ 68 మ్యాచ్‌లు ఆడి 40 విజయాలు సాధించింది. భారత మోస్ట్ సక్సెస్‌ఫుల్ టెస్ట్ కెప్టెన్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ కన్నా ముందు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాడు.






RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



ఆసక్తికరంగా 'ప్రహార్' ట్రైలర్!

బాలీవుడ్ ప్రముఖ నటుడు రాజ్ కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ప్రహార్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఉజ్వల్ నికమ్' . దేశాన్ని షాక్‌కి గురిచేసిన ముంబై ఉగ్రరూప దాడుల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. దేశం గర్వించదగ్గ ప్రముఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. ముఖ్యంగా 26/11 ముంబై ఉగ్రదాడి సమయంలో అజ్మల్ కసబ్ కేసుకు సంబంధించి ఆయన చేపట్టిన సాహసోపేతమైన వాదనలు, కోర్టు రూమ్ డ్రామా మరియు ఆయన వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ బయోపిక్‌లో ఉజ్వల్ నికమ్ పాత్రలో టాలెంటెడ్ యాక్టర్ రాజ్ కుమార్ రావు తన నటనతో మెప్పించనున్నారు. ఆయన సరసన వామికా గబ్బి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, జైదీప్ అహ్లావత్, సికందర్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అవినాష్ అరుణ్ ధవారే ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ మ్యాడాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేష్ విజన్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.



విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న 'ది ప్యారడైజ్' టీమ్!

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని టాలీవుడ్ నేచురల్ స్టార్ నానితో పాటు 'ది ప్యారడైజ్' చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. సినిమా సక్సెస్ కావడంతో పాటు, ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనకు కృతజ్ఞతగా టీమ్ అంతా కలిసి విజయవాడకు పయనమయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామా ఇటీవల భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచి బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లతో దూసుకుపోతోంది. తొలి రోజే రూ.80 కోట్లకు పైగా వసూలు చేసి నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా 'ది ప్యారడైజ్' సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం ఈ సినిమా రూ.200 కోట్ల క్లబ్ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడ చేరుకున్న నానికి ఆలయ అధికారులు మరియు వేద పండితులు ఘన స్వాగతం పన్నారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరియు చిత్ర బృందం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు నానికి వేదాశీర్వచనం అందించి, అమ్మవారి శేషవస్త్రాలు మరియు తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయకిగా నటించగా, మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో ప్రేక్షకులను అలరించారు.



ఓటీటీకి 'పూజా మేరీ జాన్'

ఓటీటీ ప్లాట్ ఫామ్స్ పై ఒక వైపున క్రైమ్ థ్రిల్లర్ జోనర్ కి సంబంధించిన కథలు దూసుకుపోతుంటే, మరో వైపున కోర్టు రూమ్ డ్రామాలు తమ జోరును కొనసాగిస్తున్నాయి. క్రైమ్ ను .. సస్పెన్స్ ను టచ్ చేస్తూ కోర్టు రూమ్ డ్రామాలు ఉండటం ఈ కాన్సెప్ట్ లకు కలిసొస్తుంది. బలమైన కథ .. కథనం కలిగిన కంటెంట్ కి ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది. నిడివి ఎక్కువగా ఉన్నప్పటికీ వాళ్లు ఈ తరహా కంటెంట్ పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. స్త్రీ ప్రధానమైన పాత్రలతో ఈ తరహా కంటెంట్ రూపొందుతుండటం ప్రత్యేకంగా కనిపిస్తోంది. అలా స్త్రీ ప్రధానమైన రెండు పాత్రల చుట్టూ తిరిగే కథలో ఒక సినిమా రూపొందింది. ఆ సినిమా పేరే 'పూజా మేరీ జాన్'. అక్టోబర్ 2వ తేదీ నుంచి 'జీ 5'లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ సినిమాలో పూజ పాత్రను మృణాళ్ ఠాకూర్ పోషించారు. ఈ పాత్ర ను కేంద్రబిందువుగా చేసుకునే ఈ కథ నడుస్తుంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434